ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -322 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం12 అక్టోబర్ 2025



## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

**- మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి**

**- ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన**

**వాషింగ్టన్, అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి** ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ బహుమతి కోసం ట్రంప్ తహతహలాడిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తు తం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమి టీ శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

# గ్లోబల్ మార్కెట్లో పోటీపడాలి



- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ

## ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి** దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై మిగతా2లో...

## నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ బజార్

- అమరావతి నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభం

-మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు మాటామంతీ



**అమరావతి, అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి** మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటే.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మిగతా2లో...

## ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

- కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు



**అమరావతి, అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి** :ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమి ంచారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం మిగతా2లో...



## వాట్సాప్ లేకుంటే ఏమి...?

**- 'అరట్టై' ఉపయోగించండి**

**- పిటిషనర్‌కు సుప్రీం సలహా**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి** వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ ''అరట్టై' పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన మిగతా2లో...

## దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

- వైకాపా తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



**చిత్తూరు అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి** దళితులకు న్యాయం చేయలేని వైకాపా పెద్దలు వారి ముసుగులో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దళితుల జోలికొస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెదురుకుప్పం మండలం దేవలంపేటలో ఇటీవల జరిగిన అంబేద్కర్ విగ్రహం కాల్చివేత ఘటన నేపథ్యంలో.. శనివారం ఆ ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు.ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల తీరు మారలేదు. నకిలీ మద్యం తయారీపై కఠిన చర్యలు తప్పవు. సొంత పార్టీ నేతలున్నా చర్యలకు వెనుకాడం. అక్రమాలకు మిగతా2లో...

## పోలీసు విధులకు ఆటంకం

- వైసీపీ నేత పేర్ని నానిపై పోలీసుల కేసు



**మచిలీపట్నం,ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 11:** మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి సిహెచ్ రాజా స్పష్టం చేశారు. శు క్రవారం మచిలీపట్నం పోలీసు స్టేషన్‌లో నాని తన అనుచరులతో కలిసి పోలీస్ అధికారి విధులకు ఆటంకం కలిగించారని, ఆర్.పేట సీఐ ఏసుబాబుపై దౌర్జన్యం చేశారని తెలిపారు. ఈ మేరకు చిలకలపూడి స్టేషన్‌లో సెక్షన్ 353,506 క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వైసీపీ నేత సుబ్బన్నను ఓ కేసు విచారణ కోసం పోలీసులు పిలిచారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన పేర్ని నాని సీఐ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు హల్‌చల్ చేశారు. సీఐతో పేర్ని నాని గొడవకు దిగారు. మెడికల్ కాలేజీ ధర్నా కేసులో తన అనుచరుడిని వేధిస్తున్నారని, మిగతా2లో...

## కల్తీ మద్యం గుర్తింపునకు ఏపీఏటీఎస్ ప్రత్యేక యాప్

**బాటిల్ లేబుల్ స్కాన్ చేస్తే తయారీ తేదీ, క్వాలిటీ వివరాలు**

**మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు**

**కల్తీ మద్యం కేసుపై నాలుగు స్వతంత్ర బృందాలతో దర్యాప్తు**

**ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**




**అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతికతను ఆయుధంగా ప్రయోగిస్తోంది. వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 'ఏపీఏటీఎస్' పేరుతో ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



2లో

## విలువిద్యను దేశవ్యాప్తంగా ప్రోత్సహించడమే లక్ష్యం

**ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్, ఉపాసన...**

**కొత్తగా ప్రారంభించిన ఆర్చరీ లీగ్ విజయంపై చర్చ**



# గ్లోబల్ మార్కెట్లో పోటీపడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనన్ని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

# నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ బజార్

(మొదటి పేజీ తరువాయి)

శనివారం నాడు నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీల్లో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హాలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ.90వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు. ÷ూష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. యితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానెప్పుడూ చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలివచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో తానూ పని చేస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌కి రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. మంత్రి నారాయణ ఎంతో చొరవతో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ని తీర్చిదిద్దారని తెలిపారు. మహిళలు దుకాణాలకి యజమానులు కావడం తమకు సంతోషం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్ లో వినియోగదారులకి ఏ వస్తువు కావాలన్నా లభ్యమయ్యే అవకాశాన్ని కల్పించారు. సోలార్ పవర్‌తో పని చేసే దీపాలు, సీసీ కెమెరాలు, రూఫ్ సిట్టింగ్‌తోపాటు వ్లై÷ను ఏర్పాటు చేశారు.

## కల్తీ మద్యం గుర్తింపునకు ఏపీఏటీఎస్ ప్రత్యేక యాప్

ఈ యాప్ తో మద్యం బాటిల్‌పై ఉన్న లేబుల్‌ను స్కాన్ చేయడం ద్వారా దాని పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. శనివారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ కీలక విషయాన్ని ప్రకటించారు.'ఏపీఏటీఎస్' యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని, మద్యం బాటిల్ లేబుల్‌ను స్కాన్ చేస్తే చాలు, ఆ మద్యం ఎప్పుడు తయారైంది, దాని నాణ్యత ప్రమాణాలు, గడువు తేదీ వంటి కీలక సమాచారం మొత్తం క్షణాల్లో కనిపిస్తుందని మంత్రి రవీంద్ర వివరించారు. ఈ ఆధునిక విధానంతో కల్తీని గుర్తించడం తేలికవుతుందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇది ఒక విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య కల్తీ మద్యం వ్యాపారుల గుండెల్లో గుబులు పుట్టించడం ఖాయమని పేర్కొన్నారు.

**పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయారు!**

అంతకుముందు, మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న ఆరోపణలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. "గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం కేసులో జైలుకు వెళ్లిన విషయాన్ని నాని మరిచిపోయినట్లున్నారు. ఇప్పుడు మా ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు" అని రవీంద్ర విమర్శించారు.

## తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

**హైదరాబాద్, అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి** టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ÷ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారుల ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ÷-లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

### • హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి** తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగు లాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట,



యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

(మొదటి పేజీ తరువాయి)

శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మరియా కొరీనా మచాడోతో ఫోన్‌లో సంభాషించినట్లు తెలిపారు. 'కొరీనా మచాడోతో ఫోన్‌లో మాట్లాడాను. నా గౌరవార్థం దాన్ని స్వీకరించినట్లు ఆమె నాతో చెప్పారు. అలా అని ఆ బహుమతి నాకు ఇచ్చేయమని నేను అడగలేదు. విపత్తు సమయంలో వెనెజువెలాలోని ప్రజలకు ఆమె చాలా సాయం చేశారు. నేను ఆమెకు తోడున్నా. ఇకముందు కూడా ఉంటా' అని వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మచాడో వెనెజువెలా ఉక్కు మహిళగా కూడా పేరుపొందారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన ప్రపంచంలోని అత్యంత పలుకుబడిగల 100 మంది ప్రముఖుల జాబితాలో కూడా ఆమె చోటు దక్కించుకున్నారు. గత ఏడాది జరిగిన వెనెజువెలా పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో గెలుపొందిన తర్వాత 58 ఏళ్ల మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ శాంతి బహుమతి దక్కడంపై మరియా కొరీనా స్పందిస్తూ.. 'స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వెనెజువెలా ప్రజలందరికీ ఈ గుర్తింపు గొప్ప ప్రేరణ ఇస్తుంది. లక్ష్యసాధనలో విజయానికి చేరువలో ఉన్నాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్మాణాత్మక మద్దతు ఇస్తున్న ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నా' అని అన్నారు.

## ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

## వాట్సాప్ లేకుంటే ఏమి...?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టటై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టటై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టటైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టటై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

## దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. నకిలీ మద్యం తయారీలో భాగస్వాములందరిపై కేసులు పెడతాం. అందులోని సూత్రధారులనూ బయటపెడతాం. దీని వెనుక ఉన్న కుట్రలను ఛేదిస్తాం అనిత అని పేర్కొన్నారు. మాజీమంత్రి పేర్ని నాని మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరీ పోలీసులను బెదిరించడం దారుణమని ఈ సందరభంగా మంత్రి అనిత అన్నారు. అతని చర్యలు పోలీసులను అవమానించేలా ఉన్నాయన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో శనివారం హోం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నానిపై చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారికి నోటీసులిస్తామని, కేసులు పెడతామని హెచ్చరించారు.

## పోలీసు విధులకు ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)

విచారణ పేరుతో రోజూ స్టేషన్ కు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాగానే తానంటే ఏమిటో ఏపీ పోలీసులకు చూపిస్తానని పేర్ని నాని హెచ్చరించారు. ఈ ఉదంతానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో తీవ్రంగా పరిగణించిన ఎస్పీ.. మాజీ మంత్రిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

## విలువిద్యను దేశవ్యాప్తంగా ప్రోత్సహించడమే లక్ష్యం

**ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్, ఉపాసన... కొత్తగా ప్రారంభించిన ఆర్చరీ లీగ్ విజయంపై చర్చ**

**అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి**



టాలీవుడ్ అగ్రహీరో, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఆయన అర్ధాంగి ఉపాసన కొణిదెల శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇటీవల తాను ప్రారంభించిన ఆర్చరీ (విలువిద్య) లీగ్ విజయవంతమైన నేపథ్యంలో ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు రామ్ చరణ్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి.ఈ సమావేశంలో, భారతదేశంలో విలువిద్యకు పూర్వ వైభవం తీసుకువచ్చే లక్ష్యంతో ప్రారంభించిన ఆర్చరీ లీగ్ గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు తెలుస్తోంది. దేశంలో ఈ క్రీడను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడం, యువతను ప్రోత్సహించడం వంటి అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ప్రధానితో చరణ్, ఉపాసన దంపతులు ఎంతో ఉత్సాహంగా మాట్లాడుతున్న దృశ్యాలు ఫొటోలలో కనిపించాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధనుస్సు చేతబట్టారు.భారత్‌లో ఐపీఎల్, ప్రో కబడ్డీ లీగ్‌ల తరహాలోనే విలువిద్య కోసం ప్రత్యేకంగా 2025లో తొలిసారిగా ఆర్చరీ లీగ్‌ను ఢిల్లీలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, తమిళనాడు, ఝార?ండ్, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్ సహా మొత్తం ఆరు రాష్ట్రాల జట్లు పోటీపడ్డాయి.




# ఆన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన ఎన్ ఎండి ఫిరోజ్






**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:** నంద్యాల నంద్యాల పట్టణంలోని చామకాలువ దగ్గర ఉన్న సౌజన్య ఫంక్షన్ హాల్ నందు ఆన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీస్ ఎగ్జిబిషన్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిధిగా హాజరై తన చేతులా మీదుగా ఎగ్జిబిషన్ ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. అన్సర్ జ్యువెలర్స్ చాలా నాణ్యతతో నమ్మకమైన గోల్డ్ ను డైమండ్స్ను మనకు అందిస్తుందని ఈరోజు సౌజన్య ఫంక్షన్ హాల్ లో ఇంత పెద్ద ఎగ్జిబిషన్ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు వచ్చి ఇక్కడ ఏర్పాటు చేసిన డిజైన్స్ ను చూడాలన్నారు. మార్కెట్ తో పోల్చుకుంటే సరసమైన ధరలకే నాణ్యతతో కూడిన బంగారు ఆభరణాలు అందించడం అన్సర్




జువెలర్స్ ప్రత్యేకత అన్నారు. వెడ్డింగ్ సీజన్ సందర్భంగా సరికొత్త ఆఫర్లతో ఆన్సర్ జువెలరీస్ మన ముందుకు వచ్చిందని నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు జిల్లెల్ల శ్రీదేవి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీమతి జిల్లెల్ల శ్రీదేవి, శ్రీ మేడ మురళీధర్లు ఈ రోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలిసిన సందర్భంగా ట్రస్ట్ బోర్డు సభ్యులు జిల్లెల్ల శ్రీదేవి మరియు మేడ మురళీధర్లు, శ్రీశైలం దేవస్థానం మరియు భక్తుల సౌకర్యాలకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీశైలం అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి మంత్రి ఫరూక్ తో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి మరియు భక్తుల సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ట్రస్ట్ బోర్డు సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శ్రీరాములు , ప్రముఖ పారిశ్రామికవేత పబ్బతి వేణు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికార ధ్యేయంగానే ముందుకు సాగాలి.

## దేశంలో జనగణనతో పాటు కులగణన జరగాలి.

## జనాభా ప్రతిపాదికన బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం కేటాయించాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:**
దేశంలో బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా బీసీ సంఘాలన్నీ కలిసి ముందుకు సాగాలని, దేశంలో జన గణనతో పాటు కులగణన జరగాల్సిందేనని, జనాభా ప్రతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో 42% సీట్లు కేటాయించాలని. సిపిఐ.బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం వడ్డే మంజుల సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు.మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ కులాలను విభజించి పాలిస్తుందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బీసీల ఓట్లతో గద్దెనెక్కి ఇప్పుడు బీసీలను పట్టించుకోవడం లేదన్నారు. కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా చూడడం దుర్మార్గమన్నారు. బీసీ సంఘం సమాఖ్య మంజుల సుబ్బరాయుడు. మాట్లాడుతూ బీసీల యొక్క ఐక్యతను పెంచి అగ్రవర్ణాలకు దీటుగా నిలబడాలన్నారు. వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి వడ్డే గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ శక్తులు దేశాన్ని కులాల ప్రతిపాదికన విభజించి పాలిస్తున్నాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జిపై దాడి జరగడం




హేయమైన చర్యగా పేర్కొన్నారు. 2023లో తెలంగాణలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన నిర్వహించిందని, కర్ణాటక కూడా కులగణన నిర్వహించిందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటికి నిధులివ్వకుండా కాలయాపన చేసిందని, ఈనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నప్పటికీ బీసీ కార్పొరేషన్లకు ఏమాత్రం నిధులు సమకూర్చలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చాలా కాలం నుండి పరిపాలిస్తున్నది ఒకే సామాజిక వర్గమన్నారు. భవసార క్షత్రియ సంఘం అధ్యక్షులు షణ్ముఖం మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రకారంగా రిజర్వేషన్లు కల్పించినప్పుడే సరైన సామాజిక న్యాయం జరిగితుందన్నారు. రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లెల్ల శ్రీరాములు మాట్లాడుతూ బీసీలకు ఎస్సీల మాదిరిగానే రక్షణ చట్టం తీసుకొచ్చి సరైన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్ మాట్లాడుతూ రాజ్యాధికారం కొరకు బీసీలందరూ శక్తి వంచన లేకుండా పోరాడాలన్నారు. గతంతో పోల్చుకుంటే బీసీలందరూ ఆర్థికంగా మెరుగుపడినా రాజ్యాధికారాన్ని సాధించుకునే విధంగా సంఘటితం కావాలన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు మాట్లాడుతూ ఓట్లు బీసీలవి.. సీట్లు ఓసీలవా అని నిలదీశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అని ఆనాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు అన్నారని, నేడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం మాత్రం కొన్ని మంత్రి పదవులిచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాయలసీమలో ఉన్న ఫ్యాక్షన్ ఫ్యాక్షనిస్టులు అందరూ సంఘటితమై బీసీలను అణగదొక్కుతున్నారన్నారు. ఈ సమావేశంలో దూదేకుల సంఘం నాయకులు గోకారి, వాల్మీకి సంఘం నాయకులు పుల్లయ్య, కురువ సంఘం నాయకులు ఓబుళపతి శివాజీ క్షత్రియ సంఘం నాయకులు సుబ్బారావు., సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు సుశీలమ్మ, నాగేంద్ర, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాది రెడ్డి వారి కళ్యాణ వేడుకలు.

**వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.**

**మరియు ఉల్లి వెంకటసుబ్బయ్య, జక్రియ బ్రదర్.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 11:** నంద్యాల జిల్లా రైతు నగరం సమీపంలో ఉన్న యాతం జయ చంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన ఆర్డబ్ల్యూఎస్ త్రీ లింగేశ్వర రెడ్డి, ప్రియాంకల వివాహం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వధూవరులను రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు కొత్తపేట జ క్రియ బ్రదర్, టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకటసుబ్బయ్య, రివెళ్ళ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, ది మురళి తదితరులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారిని పెళ్లి నిర్వాహకులు బ్యాండ్ వాయిద్యాలతో టపాసులు పేలుస్తూ పూలు చల్లుతూ ఆహ్వానించారు. అనంతరం పలు రకాలైన వంటకాలను స్వీట్లను, భోజనం కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రత కోసం సొంత నిధులతో చెత్త బండి ఏర్పాటు.

**గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహా రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ అక్టోబర్ 11:**
కామినేని పల్లె గ్రామంలో పరిశుభ్రత కోసం సొంత నిధులతో తోపుడు బండ్లను శనివారం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి తెలిపారు.



తోపుడు బండి ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చేసేందుకు వీలుంటుంది అని తెలిపారు. గతంలో ఉన్న పాత బండి పనికి రాకపోవడంతో నూతన తోపుడు బండిని తీసుకొని రావడం జరిగింది అని తెలియజేశారు. గ్రామ పరిశుభ్రత ముఖ్యమని పంచాయతీ నిధులు లేని కారణంగా సొంత నిధులతో తీసుకొని వచ్చానని గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి తెలిపారు. గతంలో కూడా ఎన్నో సమస్యలను పరిష్కరిం చానని, ఇంకను గ్రామ సమస్యలను ఎవరైనా నా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు

# ప్రధానమంత్రి మోడీ పర్యటన స్థల ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 11:**ఉమ్మడి కర్నూలు జిల్లా నందు అక్టోబర్ 16వ తేదీన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను పురస్కరించుకొని నన్నూరు వద్ద సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 16వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభలో జిల్లాలోని కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న చల్లా శ్రీలక్ష్మి.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె అక్టోబర్ 11:** నంద్యాల జిల్లా అవుకు గ్రామం యస్ సి కాలానికి చెందినా సింగిరిగాల్ల చిన్నరంగన్న భార్య సింగిరిగాల్ల హేమలత కుమార్తె వివాహ ఆహ్వానం మేరకు, శనివారంనాడు బనగానపల్లె మండలం యాగంటి క్షేత్రం లోని, శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధి నందు స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి అవుకు మండల జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి హాజరవడం జరిగింది. అనంతరం నూతన వధూవరులైన, అమూల్య %ఽ% మధుశివుడు, లను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం హేమలత కుటుంబ సభ్యులతో బంధువులతో సరదాగా మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో చల్లా జూ"ని రామకృష్ణారెడ్డి, నందిపాడు విష్ణువర్ధన్ రెడ్డి, చల్లా శ్రీలక్ష్మి కార్యకర్తలు, పెళ్ళి పెద్దలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేద్దాం.

### - శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు అక్టోబర్ 11:**ఈనెల 16న శ్రీశైలంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో వేల్పునూరు నందు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, ప్రధాని పర్యటన కమిటీ కన్వీనర్ రెడ్డప్ప శ్రీనివాస రెడ్డి, పార్టీ పరిశీలకుడు వైవీ సుబ్బారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం.సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషితో ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటన ప్రధాని మోదీ పర్యటనతో శ్రీశైలం క్షేత్రానికి మహర్దశతో పాటు అటవీ ప్రాంతంలో రోడ్ల విస్తరణ సాకారం కానుంది.సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో దేవస్థానం నకు స్థలం సమస్య పరిష్కారం కానుంది.టెంపుల్ కారిడార్ మంజూరుతో క్షేత్రం దశ, దిశ మారి భక్తులకు, పర్యాటకులకు ఆధ్యాత్మిక సౌకర్యాలు మెరుగవుతాయి.నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రధాన మంత్రి మన నియోజకవర్గం నకు రావడం అదృష్టంగా భావిస్తున్నా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రధాని రాకతో శ్రీశైలం క్షేత్రం, నియోజకవర్గం పర్యాటకంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది.

# అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ ఇవ్వాలి.

### - గుంటూరు జిల్లా ఐ&పిఆర్ డిడికి నిమ్మరాజు వినతి.

**ఆంధ్ర ప్రగతి గుంటూరు, అక్టోబర్ 11:**
ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనలను గౌరవిస్తూనే అర్హులైన పాత్రికేయులందరికీ అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు కోరారు. సమాచార, పౌర సంబంధాల శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తన చిరకాల మిత్రుడు ఎల్.రమేష్ ను గుంటూరులోని కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

ఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అత్యధికంగా జర్నలిస్టులు వుండేవారని, 1981 నుంచి 1999 వరకు తాను 10 ఏళ్లపాటు అక్రెడిటేషన్ కమిటీ, దాడుల నివారణ కమిటీలలో సభ్యునిగా వ్యవహరించానని గుర్తుచేశారు. ఆ సమయంలో డీపీఆర్వోలుగా సేవలందించిన ఎ.విఠల్ రావు, ఎల్.స్వర్ణలత, ఎస్.లాల్ జాన్ తదితరులు, ఏఒక్కరు కూడా తనకు అక్రెడిటేషన్ కార్డు లేదనకుండా పాత్రికేయులకు ఎంతగానో సహకరించారని



తెలిపారు. అలాగే నాటి కలెక్టర్లు, ఆర్టీసీ ఉన్నతాధికారులు సహకరించారు. సుదీర్ఘకాలం తర్వాత ఇపుడు కమిటీలు ఏర్పాటవుతున్నందున అర్హులకు జీవోలు అడ్డవస్తే ఆలోచించి, పరిశీలించి, తక్షణం తగిన నిర్ణయం తీసుకునే అవకాశం వుందన్నారు. గతంలో తాము ఇదే రీతిలో వ్యవహరించామని ఆయన పేర్కొన్నారు.

1999-2001 మధ్య తాను విశాఖపట్నంలో పనిచేస్తున్నపుడు తొలుత ఎ.వి.నరసింహులు, ఆపై ఎల్.స్వర్ణలత డీపీఆర్వోలుగా పనిచేస్తే, రమేష్ ఏపీఆర్వోగా పనిచేశారని నిమ్మరాజు గుర్తుచేశారు. ఆ సమయంలో తాను అక్కడ కూడా అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా పనిచేశానన్నారు. 1996లో ఏపీఆర్వోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన రమేష్ 2004 వరకు విశాఖలోనూ, ఆపై డివిజనల్ పీఆర్వో, డీపీఆర్వో, అడిషనల్ డైరెక్టర్ గా గత నెల వరకు ఉత్తరాంధ్రలో పనిచేస్తూ జర్నలిస్టులతో సన్నిహితంగా మెలిగారని నిమ్మరాజు తెలిపారు. గత 35 ఏళ్లుగా కార్యాలయంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఇటీవల కొంతకాలం ఇంచార్జ్ డీపీఆర్వోగా, ప్రతి జర్నలిస్టు కు సహకారిగా పనిచేస్తూ వచ్చిన డివిజనల్ పీఆర్వో శ్యామ్ ను ఈ సందర్భంగా నిమ్మరాజు అభినందించారు.

# అటవీ శాఖ ఉద్యోగుల ఆటవిడుపు క్రీడల్లో సత్తా చాటగలం.

### -నిత్యం వన్య మృగాలతో ప్రమాదకరమైన పరిస్థితుల్లో అడవుల్లో విధులు నిర్వహించే మేం కూడా ఆటలు ఆడగలం.

**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 11:**
ఆర్జీఎం కళాశాల గ్రౌండ్ నందు అటవీశాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులకు క్రీడాలు రెండు రోజులు పండగ వాతావరణంలో ఉల్లాసంగా ఉత్సాహంగా అటవీశాఖ అధికారులు సిబ్బందిలో కనిపించింది. అటవీశాఖ సిబ్బంది అనునిత్యం విధుల్లో భాగంగా ఎక్కువ శాతం అటవీ ప్రాంతంలోనే ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున అటవీ శాఖ సిబ్బంది ఒత్తిడికి లోను కాకుండా కొంత సమయాన్ని క్రీడలకు కేటాయిస్తూ ఆటవిడుపుగా ఉల్లాసంగా ఉత్సాహంగా చైతన్యవంతులుగా తమ ఆరోగ్యాలను కాపాడుకునే అవకాశాన్ని కల్పించాలన్న సదుద్దేశంతో ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు బి.విజయ కుమర్ ఐఎఫ్ఎస్. కనవేటర్ ఆఫ్ ఫారెస్ట్ - ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర సర్కిల్,నంద్యాల వారు తెలిపారు. 71 వ ఎన్ఎస్టిఆర్ సర్కిల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో అటవీశాఖ ఉద్యోగులకు పోటీ తత్వాన్ని స్ఫూర్తిని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో 4 డివిజన్ లు పాల్గొనడం విశేషం నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం, ఆత్మకూరు,



డివిజన్ల అటవీశాఖ ఉద్యోగులు కబడ్డీ,క్రికెట్, టెన్నిస్,లాంగ్ జంప్,తాడు లాగు తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను కనపరుస్తూ తమ సహ ఉద్యోగులపై స్నేహభావంతో విజయం సాధించాలనే తపనతో ఈ క్రీడా పోటీల్లో సుమారు వందమంది అటవీశాఖ ఉద్యోగులు పాల్గొన్నారని ఆయన అన్నారు.ఈ క్రీడా పోటీల్లో విజయం సాధించి ఎన్నిక కాబడిన వారు రాష్ట్రస్థాయిలో అటవీశాఖ అధికారులు నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు నవంబర్ 17వ తేదీ అటవీ శాఖ నిర్వహించే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని బి.విజయ కుమర్ ఐఎఫ్ఎస్. కనవేటర్ ఆఫ్ ఫారెస్ట్ - ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ సర్కిల్,నంద్యాల వారు తెలిపారు. అనంతరం నంద్యాలలో ఆర్జిఎం కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బి విజయ్ కుమార్ ఐఎఫ్ఎస్ చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఇలాంటి క్రీడా పోటీలను ప్రతి డివిజన్లో మూడు నెలలకు ఒకసారి నిర్వహించి అటవీ సిబ్బందిని చైతన్యపరిచే విధంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోఅనురాగ్ మీనా ఐఎఫ్ఎస్ డిప్యుటి డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ నంద్యాల.నిషాకుమారి ఐఎఫ్ఎస్ డిప్యూటి డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ గిద్దలూరు.మహ్మద్ అబ్దుల్ రావుఫ్ ఐఎఫ్ఎస్ డిప్యుటి డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ నంద్యాల.బాలరాజు ఐఎఫ్ఎస్ సబ్ డీఎఫ్ఓ. ఎస్.బి.శ్రీనివాస్ ఏసిఎఫ్, సబ్ - డీఎఫ్ఓ రుద్రవరము.జెడ్.నాసిర ఝా ఎఫ్ఆర్ఓ నంద్యాల రేంజ్.ఉదయ్ దీప్ ఎఫ్ఆర్ఓ జిబిఎం రేంజ్ .శ్రీనివాసులు ఎఫ్ఆర్ఓ జిటిడి గాజులపల్లి రేంజ్.ముర్తుజావలి ఎఫ్ఆర్ఓ రుద్రవరం రేంజ్.మరియు నాలుగు డివిజన్ ల ఉద్యోగులు వివిధ రకాల క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు, అందులలో పొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## ఈతకు వెళ్లి వ్యవసాయ కళాశాల విద్యార్థి మృతి.






**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 11:**నంద్యాల జిల్లా మహానంది మండలం ఎం సి ఫారం గ్రామంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న జనార్ధన్ నాయక్ అనే విద్యార్థి ఈతకు వెళ్లి మృతి చెందినట్లు సమాచారం. కళాశాల సెలవు దినం కావడంతో విద్యార్థులు పాలేరు వాగు వద్దకు సుమారు పదిమంది కలిసి బట్టలు ఉతికి, ఈత కొట్టేందుకు వెళ్లి అస్వస్థకు గురయ్యాడని స్థానికులు పేర్కొన్నారు. తోటి విద్యార్థులు గమనించి బయటకు తీసి కళాశాల అధికారులకు సమాచారం ఇవ్వడంతో అంబులెన్సులో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోని మృతి చెందినట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న మహానంది పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది.

## నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొల్ల బత్తుల కార్తీక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 11:**
నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం కొల్ల బత్తుల కార్తీక్ నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు



స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిపాలనలో సమర్థత, పారదర్శకతను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేసే దిశగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## ప్రధాని మోదీ కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేద్దాం."

### -ఎన్ ఎండి. ఫిరోజ్, ప్రధాన కార్యదర్శి,టీడీపీ,నంద్యాల జిల్లా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:**
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్, నియోజకవర్గ పరిశీలకులు ఆలం నర్సింహా నాయుడు గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ.. అక్టోబర్ 16న ప్రధాని నరేంద్ర మోడి గారి ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన ఉమ్మడి జిల్లాకు మైలురాయిగా నిలవనుందని కూటమి ప్రభుత్వం జీఎస్టీ స్లాబులను తగ్గించి వ్యాపారవేత్తలకు, పేద మరియు మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించడంతో ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మరోసారి



రుజువయ్యిందన్నారు.ఈ పర్యటనలో ప్రధాని ఓర్వకల్లు మరియు శ్రీశైలం ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన మరియు నిధులు విడుదల చేయనున్నారని తెలిపారు.ఈ సందర్భాన్ని చారిత్రాత్మకంగా నిలబెట్టేందుకు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి వేలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై ప్రధాని పర్యటనను విజయవంతం చేయ్యాలని పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, కౌన్సిలర్లు నాగార్జున, ఖండె శ్యాం సుందర్ లాల్, గోస్పాడు కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు టీడీపీ నాయకులు శివ శంకర్ యాదవ్, ఇలియాజ్, దూదేకుల దస్తగిరి మరియు వందలాది సంఖ్యలో నంద్యాల అసెంబ్లీ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా..

## అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు.

**నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమనిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.**

**నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం.**

**నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం.జావళి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:**
నంద్యాల సబ్ డివిజన్ నందు రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాలలో తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని నంద్యాల ఏ ఎస్ పి హెచ్చరించారు.ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయదారులకు, సంబందిత అదికారులకు నంద్యాల ఏ ఎస్ పి ఆదేశించారు.దీపావళి పండుగ నేపథ్యంలో నంద్యాల




ఏఎస్పి ఆదేశాలతో ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అనే విషయమై పోలీసు అదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుంది. నంద్యాల సబ్ డివిజన్ నందు దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి.బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా సమాచారం అందించాలని, ఉంచుతామని నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి విజ్ఞప్తి చేశారు.

## దైవనామ స్మరణ బ్రతుకులకు ధన్యతను చేకూర్చుతుంది.

### - డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తితిదే



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా అక్టోబర్ 11:** దైవ నామస్మరణ బ్రతుకులకు ధన్యత చేకూర్చుతుందని, సన్మార్గ వర్తనులు కావాలంటే ప్రతి వ్యక్తికి దైవభక్తి ఉండాలని అటువంటి దైవభక్తి అలవడాలంటే గుడి, బడి, ఆచార్యుడు ఈ మూడు మూల బిందువులని, ఇవి పవిత్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు



హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భగవన్నామ విశిష్టతపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కె.రుక్మాంగధరెడ్డి, కే ఆనంద రెడ్డి, గ్రామ సర్పంచ్ యం.గోవిందు, ఆలయ ధర్మకర్త తెలుగు వీరేష్, టి.లక్ష్మన్న, గురురాజ, శ్రీనివాసులు, టి గోపాల్, టి రామచంద్ర, టి నాగేష్, బుడ్డ గోకారి, రామలింగప్ప, తిక్కయ్య పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలిక దినోత్సవం.

**ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో 50 మంది బాలికలకు నిత్యావసర కిట్ల పంపిణీ.**

**ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో నిర్వహణ. - బాలికలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో అగ్రస్థానం చేరుకోవాలి: డాక్టర్ రవి కృష్ణ.**




ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు నిత్యావసర కిట్లు అందిస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతినిధులు.




ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా ఎయిమ్ ఫర్ సేవ చాత్రాలయ బాలికలతో లయన్స్ క్లబ్ సభ్యులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:** శనివారం ప్రపంచ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, మహానంది మార్గంలో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, ఆత్మకూరు నాగభూషణం శెట్టి చారిటీస్ చైర్మన్ ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో 50 మంది బాలికలకు నిత్యావసర కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు సుదర్శనం శెట్టి మాట్లాడుతూ కుటుంబంలో బాలికలే కీలక పాత్ర వహిస్తున్నారని,అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. చాత్రాలయ బాలికలకు సహకారం అందిస్తామన్నారు. డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ బాలికలను విద్యారంగంలో అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి అన్ని రంగాలలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వాలు,సామాజిక సేవా సంస్థలు బాలికలను ప్రోత్సహించడానికి ముందుకు వస్తున్నాయని ఆ అవకాశాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి, డాక్టర్ సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, ఆత్మకూరు రవికుమార్,లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నిజాముద్దీన్,కోశాధికారి అమిదేల జనార్ధన్,చాత్రాలయ నిర్వాహకులు మోక్షేశ్వరుడు , చాత్రాలయ బాలికలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం - మరో చరిత్రకు సిద్ధం.

**జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 11:** 2026 జనవరి మరో డీఎస్సీకి సిద్ధం కావాలని,ఏపీ యువ మంత్రి నారా లోకేష్ పిలుపు ఇవ్వడం శుభ పరిణామం జనసేన నాయకులు దండు మురళీకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఏటా డీఎస్సీ డీఎస్సీ నిర్వహిస్తామని యువ గళం పాదయాత్ర సమయంలో చెప్పిన మాట ప్రకారం విద్యాశాఖ మంత్రి లోకేష్ మరోసారి కుటుంబ ప్రభుత్వం అధర్ లో చరిత సృష్టించేందుకు సిద్ధమయ్యారు అన్నారు.ఆ ప్రకారం నవంబర్ లో టెట్.2026 జనవరి లో డీఎస్సీ నోటిఫికేషన్,మార్చిలో డీఎస్సీ పరీక్ష.మాట ఇస్తే ఇలా ఉండాలి. దీన్నే అసలైన విశ్వసనీయత అంటారు. మెగా డీఎస్సీలో ఎంపిక కాలేకపోయామే అని నిరాశ చెందిన ఉపాధ్యాయ అభ్యర్థులకు ఎగిరి గంతేసే వార్త చెప్పారు మంత్రి నారా లోకేష్.ప్రతి ఏటా డీఎస్సీ అన్న తన హామీని నిలబెట్టుకుంటూ మరో డీఎస్సీకి ప్రకటన చేసి కూటమి ప్రభుత్వం.ఈ కార్యక్రమలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు మరాచు గురు బాబు, నాగి వెంకటేశ్వర్లు, శనగల కిషోర్ నాయుడు, దినేష్, అశోక్, శ్రవణ్, అడ్వకేట్ లు జీ.వీ.ఎన్.ప్రసాద్, జీ.శ్రీ చైతన్య, కృష్ణ గౌడ్, డాక్టర్ జీ.రమేష్ జనసైనికుల తదితరులు.

# ఆపద సమయంలో శక్తి యాప్ ఆయుధం.



**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 11:** మహిళలకు ఆపద సమయంలో శక్తి యాప్ ఆయుధంగా పనిచేస్తుందని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డీఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినులకు శక్తి యాప్, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, చైన్ స్నాచింగ్, 7993485111, 1098, 112,1930, గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్క విద్యార్థిని కచ్చితంగా శక్తి యాప్‌ను తమ తల్లిదండ్రుల ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని ఆపద సమయాలలో పోలీసుల సహాయాన్ని పొందాలని తెలిపారు.శక్తి యాప్‌ను వినియోగిస్తున్న సమయంలో శక్తి ఆప్లో ఎస్ఓఎస్ కాల్స్ అనే ఆప్షన్ ను ఎంపిక చేయడం ద్వారా, బాధితుల లైవ్ లకేషన్ పోలీసులకు చేరవేయబడుతుందని, క్షణాల్లో పోలీసులు అక్కడికి చేరుకుని సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల శక్తి టీం సభ్యులు వెంకటేశ్వర్లు, రఫీ, మహిళా పోలీస్ స్నేహలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై

# దాడులు చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

**బహుజన టీచర్స్ ఫెడరేషన్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:**
విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగికి మరియు స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఆయా శాఖలది మరియు పోలీస్ శాఖది కూడా ఉంటుందని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ అన్నారు. జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులపై దాడులు చేయడం గత కొన్నేళ్లుగా ఒక ఫ్యాషన్ లా మారిందనీ, ఇటు రాజకీయ నాయకులు అటు పలు రకాల సంఘాల నాయకుల పేరుతో ఉద్యోగులపై దాడులు చేయడాన్ని బీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.
గత నెలలో చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై బూట్ విసరడం అయితేనేమి, ఇటీవలే గోనెగండ్ల టీచర్ పై దాడి, ఇతర కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులపై దాడి, పోలీస్ వారిపై దాడి చేయడం అమానుషం. ఉద్యోగులు ఏదైనా పొరపాటు మరియు తప్పిదాలు చేసినప్పుడు చట్టపరంగా ఫిర్యాదు చేయాలి తప్పితే దాడి చేయకూడదని, అలా దాడి చేస్తే చట్టపరిధిలో దాడి చేసేవారు కూడా దోషులుగా పరిగణించబడతారు ఆ విషయం తెలుసుకోవాలని అన్నారు.
విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై, ఉపాధ్యాయులపై ఎవరు దాడి చేసిన తప్పే. కావున పోలీసులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఎవరేని దాడి చేసినప్పుడు లేదా విధులకు ఆటంకం కలిగించినప్పుడు ఏ విధంగానైతే కేసులు నమోదు చేస్తారో? అదేవిధంగా విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగి పై దాడి జరిగినప్పుడు అలాంటి కేసులే నమోదు చేయాల్సిన బాధ్యత పోలీసు వారిపై ఉంటుందని, అలాంటివారిపై కఠిన చర్యలు ఉండేలా చూడాలని పోలీస్ వారికి బహుజన టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.

## గో బ్యాక్ మోడీ నిరసన ర్యాలీకి మద్దతుగా

# వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 11:**
ఏపీకి ప్రత్యేక హోదా,విభజన హామీలు అమలు చేస్తానని చెప్పి ఇచ్చిన హామీని మరచిన ప్రధానమంత్రి జిల్లాకు రావడాన్ని వ్యతిరేకిస్తున్నాం.
విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న నూతన జాతీయ విద్యా విధానం ఎన్ ఈ పి 2020 ను తక్షణమే రద్దు చేయాలి. ఈ నెల 16న ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి జిల్లా పర్యటన నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 15న జరిగే నిరసన ర్యాలీకి విద్యార్థి యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం సీపీఎం కార్యాలయం నందు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్యప్రతాప్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజా,డీ వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి శివ పాల్గొని మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి అయిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాడన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ హామీని అమలు చేయకుండా వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు



చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా విద్యా ర్థులను యువకులను నిర్లక్ష్యం చేసి ఏ ముఖంతో నంద్యాల జిల్లాకి వస్తున్నారని వారు విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు జీఎస్టీ వల్ల రాష్ట్రానికి ప్రతి సంవత్సరం 8 వేల కోట్లు నష్టం జరుగుతుందని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు జీఎస్టీ 2.0 ఉత్సవాల్లో ఏ విధంగా పాల్గొంటారని వారు ప్రశ్నించారు.నంద్యాల,కర్నూల్ పర్యటనలో ఆంధ్ర ప్రదేశ్ రావలసిన ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్ స్థాపన,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ నరేంద్ర మోడీని గట్టిగా అడగాలని వారి డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలు మోడీ గో బ్యాక్ అనే నినాదంతో ఈ నెల 15న నంద్యాల నగరంలో మార్కెట్ యార్డ్ నుంచి గాంధీచౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ నిరసనకు విద్యార్థి, యువజన సంఘాలుగా తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, ఈ నిరసనకు నంద్యాల జిల్లాలో అధిక సంఖ్యలో విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీ డీ ఎస్ యూ నాయకులు శ్రీనివాసులు,రంగ, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు శశి, అక్రమ్,మధు, ఎస్ ఎఫ్ ఐ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు.

**అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**



**కర్నూలు క్రైమ్ అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి**
బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం తెలిపారు. బిట్ కాయిన్లో రూ. 5 వేలు పెట్టుబడి పెడితే మూడు గంటల్లోనే రూ. లక్ష అయ్యింది. కావాలంటే కింద ఉన్న స్క్రీన్షాట్లు చూడండి అంటూ కొత్త నంబర్లు లేదా తెలిసిన వ్యక్తుల నంబర్ల నుండి మీకు లింకులు వస్తున్నాయా జాగ్రత్త అది సైబర్ నేరగాళ్ల పనేననిగుర్తించండని ఈ తరహా వచ్చిన లింకు తెరిచి పెట్టుబడి పెట్టండి అని మీకు సందేశం వస్తే. ఏమాత్రం ఆలోచించకుండా లింకు తెరిచి పెట్టుబడి పెడితే అంతే సంగతులు.పెట్టుబడులు పెడితే లాభాలు వస్తున్నాయంటూ ఫాలోవర్లకు నకిలీ లింకులు పంపిస్తున్నారు. పెట్టుబడులు పెట్టాలంటూ, బిట్ కాయిన్, క్రిప్టో కరెన్సీలలో మదుపు చేస్తే లాభాలంటూ స్నేహితులకు సందేశం పంపిస్తారు. మోసపోయాక గుర్తిస్తున్నారు... నమ్మించేందుకు లాభాలు వచ్చినట్లు కొన్ని ఫొటోలు చూపిస్తారు. కొందరు ఆ సందేశాలు చూసి లింకు ద్వారా రూ.లక్షల్లో నగదు పెడుతున్నారు.తొలుత లాభాలు వచ్చినట్లు చూపించే నేరగాడు భారీగా సొమ్ము పెట్టాక డబ్బు తిరిగి తీసుకునేందుకు వీలు లేకుండా చేస్తాడు. ఖాతా నిర్వహించే అసలు వ్యక్తికి ఫోన్ చేసినప్పుడు మోసపోయామని బాధితులు గుర్తిస్తున్నారు. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వాటిని నమ్మకండి ముఖ్యంగా టెలిగ్రామ్ / ఫేస్బుక్ లో డబ్బులు ఇన్వెస్ట్ చేసేదానికి లింక్ వస్తే అసలు క్లిక్ చేయకూడదు.అలా క్లిక్ చేస్తే సున్నితమైన మీ డేటా వాళ్ల చేతిలోకి వెళ్తుంది కనుక ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయడానికి ప్రయత్నించకండి ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని, ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు విజ్ఞప్తి చేశారు.

# సీఎం జీఎస్టీ సభ ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష



**ఓర్వకల్ అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి**
ప్రధాని మోడీ అక్టోబర్ 16న కర్నూలు జిల్లాలో నిర్వహించే జీఎస్టీ బహిరంగ సభ ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డినేతృత్వంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో ఉన్న కంట్రోల్ రూమ్‌లో సమీక్ష జరిగింది. భద్రత, రవాణా, త్రాగునీరు, భోజన ఏర్పాట్లపై చర్చించి ట్రాఫిక్ నియంత్రణ కోసం టోల్ గేట్లను తాత్కాలికంగా మూసివేయాలని సూచించారు. సీనియర్ ఐఏఎస్ వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సభా ప్రాంగణంలో కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించిన మంత్రులు అధికారులు

**కర్నూలు అక్టోబర్ 11ఆంధ్ర ప్రగతి** ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పర్యటన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశమునకు హాజరైన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ , రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి వర్యులు బీ.సీ జనార్ధన్ రెడ్డి , కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితా రెడ్డి , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాజి నీటి పారుదల శాఖామాత్యులు శ్రీదేవినేని ఉమా మహేశ్వరరావు డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ కర్నూల్ పార్లమెంట్ టి.డి.పి ఉపాధ్యక్షులు పుల్లయ్య అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చేపలను మింగుతున్న కాలుష్యం !

**అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి**
పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమి అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్‌బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷-రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి



వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్‌ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శు ద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు.

యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని

మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి. అయితే వెంటనే అధికారులతో సమస్యపై చర్చించడంతో కొంత ఆశ చిగురిస్తోంది.

## దగ్గుమందుపై తమిళనాడు సర్కార్ నిర్లక్ష్యం

### తగు చర్యలు తీసుకోక పోవడంతోనే సిరప్ మరణాలు - కేంద్ర ప్రభుత్వవర్గాల గుర్తింపు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి** రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని గుర్తించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోక పోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని పేర్కొన్నాయి. దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కంపెనీని ఇప్పటివరకు వారు ఒక్కసారి కూడా తనిఖీ చేయలేదన్నాయి. దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ పలు వైఫల్యాలను గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది.




మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం డైఇథైలిన్ ÷-లగైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూరితమైనదిగా అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ తన దర్యాప్తులో పలు లోపాలను గుర్తించినట్లు సమాచారం. ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి. ఆ ఫార్మా సంస్థలో ఏ ప్రభుత్వ ఏజెన్సీ ఆడిట్ నిర్వహించ లేదని తెలుస్తోంది. అలాగే ఔషధ తయారీ సంస్థగా ఈ కంపెనీ కేంద్ర పోర్టల్‌లో రిజిస్టర్ కాలేదని

గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చే గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీస్ సర్టిఫికేట్ లేకుండానే దశాబ్దాల పాటు ఫార్మా సంస్థ నడిచేందుకు తమిళనాడు ప్రభుత్వం అనుమతివ్వడాన్ని దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. విచారణలో భాగంగా కేంద్ర బృందానికి రాష్ట్ర అధికారులు సహకరించడం లేదని, ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించింది. కాగా, డ్రగ్స్ తయారీ యూనిట్లను తనిఖీ చేయడంలో కేంద్రం విఫలమైందని ఇప్పటికే తమిళనాడు విమర్శించింది. ఈ అంశంపై తమిళనాడు ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ మాట్లాడుతూ.. మరింత హాని జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుందని చెప్పారు. ఇక, కంపెనీ యజమానిని రెండు రోజుల క్రితం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## పూరన్ ఆత్మహత్యలో దర్యాప్తు ముమ్మరం

### రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాను తప్పించిన ప్రభుత్వం

చండీఘడ్,**అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి**



: హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాపై అధికారులు వేటు వేశారు. పూరన్ ఆత్మహత్యకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లో హరియాణా పోలీస్ డైరెక్టర్ శత్రుజీత్ సింగ్ కపూర్‌తో పాటు రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాల పేర్లను చేర్చాలంటూ ఆయన భార్య సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఎస్పీని పదవి నుంచి తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అమ్నీత్ కుమార్‌కు లేఖ రాశారు. ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని.. ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటానికి కోట్లాది మంది భారతీయులు అండగా ఉన్నారంటూ ఆమె రాసుకొచ్చారు. 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మంగళవారం చండీగఢ్‌లోని తన నివాసంలో ఆయన రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, ఇతర అధికారులు ఈ కేసులో నిందితులుగా ఉండటంతో తాను ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అమ్నీత్ కుమార్ ఆరోపించారు. దీనిపై పోలీసులు ఎఫ్‌ఐఆర్ చేయగా.. అది అసంతృప్తిగా ఉందని, నిందితులందరి పేర్లు చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

## గుంటూరులో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు

### వర్ధమాన, ప్రముఖ చిత్రకారులను ఆహ్వానం



గుంటూరు,**అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి** గుంటూరులో నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు వేదికగా అద్భుతమైన చిత్ర కళా ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్ వెల్లడించారు. 2026, జనవరి 3, 4, 5 తేదీల్లో ఈ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతాయని వివరించారు. అందులో భాగంగా స్థానిక శ్రీ సత్యసాయి స్పిర్చివల్ సిటీ ప్రాంగణంలో 'మన అమరావతి' పేరుతో చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో తెలుగు సంస్కృతి, తెలుగు భాషా వైభవం, ఆంధ్రప్రదేశ్ కీర్తి, పర్యావరణంతోపాటు ప్రకృతి సౌందర్యం తదితర అంశాలను ప్రతిబింబించే 'చిత్రకళా కృతులను' ప్రదర్శించేందుకు వర్ధమాన, ప్రముఖ చిత్రకారులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అయితే ఈ ప్రదర్శనలో ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాలను మాత్రం అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇక ఈ ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ కళాకారునికి ప్రశంసా పత్రంతోపాటు ఈ మహాసభల అభినందన పతకం అందిస్తామని వివరించారు. చిత్రకారులు తమ చిత్రాలను కింద చిరునామాకు 2025, డిసెంబర్ 15వ తేదీ లోపు పంపాల్సి ఉంటుందని ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. .

## బెంగాల్లో మరో దారుణ ఘటన

### వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

### నిందితుల కోసం పోలీసుల గాలింపు

కోల్‌కతా,**అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి**



పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మరో గ్యాంగ్ రేప్ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీ సమీపంలో ఎంబీబీఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. సదరు విద్యార్థిని ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చి పశ్చిమ బెంగాల్‌లో ఎంబీబీఎస్ చదువుతోంది. ఒడిషా రాష్ట్రం జలేశ్వర్ కు చెందిన యువతి శుక్రవారం రాత్రి పానీపురి తినేందుకు తన స్నేహితుడితో కలిసి కాలేజీ నుంచి రాత్రి 8:30 గంటల సమయంలో బయటకు వెళ్లింది. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో గమనించిన రాకాసిమూకలు దుర్మార్గానికి ఒడిగట్టారు. అమ్మాయితో ఉన్న అబ్బాయిని పక్కకు నెట్టేసి గట్టిగా కొట్టారు. ఆ అమ్మాయిని దుర్మార్గులు కాలేజీ వెనకాల ఉన్న అడవిలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలి ఫోన్ లాక్కుని దూరంగా పడేసి అక్కడి నుంచి పారిపోయారు. విద్యార్థిని స్నేహితుడు జరిగిన విషయమంతా తన హాస్టల్ లోని విద్యార్థులకు చెప్పగా అందరు కలిసి బాధితురాలిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి పేరెంట్స్‌కు జరిగిన విషయం తెలియజేయగా.. ఒడిషాలోని జలేశ్వర్ నుంచి బయల్దేరి పశ్చిమ బెంగాల్ కు చేరుకున్నాయి. తమ కూతురికి జరిగిన ఘటనపై గుండెలవిశేలా రోదించారు. తక్షణమే ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాలేజీలో సరైన భద్రతా చర్యలు లేవని యాజమాన్యంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై దుర్గాపుర్ న్యూ టౌన్‌షిప్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పశ్చిమ బెంగాల్ మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి షశి పంజా మాట్లాడుతూ.. విద్యార్థిని చికిత్స పొందుతోందని, వైద్యులు అప్రమత్తంగా ఉండి చికిత్స అందిస్తున్నారని చెప్పారు. యువతిపై సామూహిక అత్యాచారం చేయడం దారుణమని పేర్కొన్నారు. పోలీసుల విచారణపై తల్లిదండ్రులు నమ్మకంతో ఉన్నారన్నారు. ఇలాంటి నేరాలను రాజకీయం చేయవద్దని కోరారు. మరోవైపు కాలేజీ నుంచి రాష్ట్ర ఆరోగ్య శాఖ నివేదికను కోరింది. మహిళా జాతీయ కమిషన్ ఒక బృందం దుర్గాపుర్‌కు వెళ్లి బాధితురాలు, ఆమె తల్లిదండ్రులను కలవడం కోసం సిద్ధమవుతోంది.

## మరింత పెరిగిన బంగారం ధరలు

హైదరాబాద్,**అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి** బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 24, 260కు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 13, 900కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 24, 410కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 14, 050కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు కిలో వెండి ఏకంగా 3000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర 1, 87, 000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర రూ. 1, 77, 000గా ఉంది. ఈ ఏడాది చివరి నాటికి కిలో వెండి ధర రెండు లక్షల రూపాయలకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం సిల్వర్ వేగం చూస్తుంటే అంత సమయం పట్టేలా కనిపించడం లేదు

## అఫ్గాన్ మంత్రి మీడియా సమావేశం

### మహిళా జర్నలిస్టులకు అందని ఆహ్వానం

### తమకు సంబంధం లేదని వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ,**అక్టోబర్ 11 ఆంధ్ర ప్రగతి**



అఫ్ఘానిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ముత్తకీ పాల్గొన్న ప్రెస్ మీట్‌కు మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై వివాదం రేగుతోంది. ఈ వివాదంపై తాజాగా కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ పత్రికాసమావేశం నిర్వహణలో తమ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేసింది. పత్రికా సమావేశానికి సంబంధించి అహ్వానాలు ముంబైలోని అఫ్ఘాన్ కాన్సుల్ జనరల్‌లో గల కొందరు ఎంపిక చేసిన జర్నలిస్టులకు అందాయని విదేశాంగ శాఖ తెలిపింది. ఎంబసీ పరిసరాలు భారత ప్రభుత్వ పరిధిలోకి రావని కూడా స్పష్టం చేసింది. అఫ్ఘాన్ మంత్రి ప్రెస్ మీట్‌లో మహిళా జర్నలిస్టులు ఎవరూ కానరాలేదు. పత్రికా సమావేశానికి వెళ్లేందుకు ప్రయత్నించిన కొందరు మహిళలను కూడా అడ్డుకున్నట్టు వార్తలు వచ్చాయి. దీంతో, సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. మహిళా జర్నలిస్టులందరూ గౌరవప్రదమైన డ్రెస్ కోడ్‌నే అనుసరించినా వివక్ష ఎందుకని కొందరు నెట్టింట ప్రశ్నించారు. తాలిబాన్‌ల పాలనలో అఫ్ఘాన్ మహిళలు తీవ్ర అణచివేత ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. విద్య, ఉద్యోగం, రాజకీయ రంగంలో మహిళలపై అక్కడ తీవ్ర ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిపై ఐక్యరాజ్య సమితి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలు సంక్షోభస్థాయికి చేరుకున్నాయని పేర్కొంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం12 అక్టోబర్ 2025

# టీమిండియా భారీ స్కోరు

- 578-5 వద్ద తొలి ఇన్నింగ్ డిక్లేర్
- సెంచరీలతో అదరగొట్టిన జైస్వాల్, గిల్!
- వెస్టిండీస్ నాలుగు వికెట్లకు 140 పరుగులు
- ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్

తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా రెండో టెస్టులోనూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. శనివారం రెండో రోజు ఆటముగిసే సరికి వెస్టిండీస్ 43 ఓవర్లలో నాలుగు వికెట్లకు 140 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఆలిక్ అతనాజ్ (41) టాప్ స్కోరర్ గా నిలిచాడు. క్రీజులో షాయ్ హెూప్ (31 బ్యాటింగ్), వికెట్ కీపర్ బ్యాటర్ టెవిన్ ఇమ్లాచ్ (14 బ్యాటింగ్) ఉన్నారు. ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్ నిలిచింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజాకు మూడు వికెట్లు దక్కాయి. కుల్దీప్ యాదవ్ కు ఒక వికెట్ దక్కింది. అంతకుముందు తొలి ఇన్నింగ్సు ను 578-5 వద్ద భారత్ డిక్లేర్ చేసింది. జోమెల్ వర్రీకాన్ కు మూడు వికెట్లు దక్కాయి. రవీంద్ర జడేజా(3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది. ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్(67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్(25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా.. అలిక్ అథనాజే(84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహెూప్(46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్(0) డకౌటవ్వగా.. టెవిన్ ఇమ్లాచ్(14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు.అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), ధ్రువ్ జురెల్(79 బంతుల్లో 5 ఫోర్లతో 44), కేఎల్ రాహుల్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్(3/98) మూడు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. మూడో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. వెస్టిండీస్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకొని బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ రసవత్తరంగా మారుతుంది. అలా కాకుండా పెవిలియన్ క్యూ కడితే భారత్ ఏకపక్ష విజయాన్నందుకోనుంది. రెండో రోజు ఆటలోనూ మూడు సెషన్లలో టీమిండియా ఆధిపత్యం చెలాయించింది. 318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లోనే అనవసర పరుగుకు ప్రయత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా



వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా అతను డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డితో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా.. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్‌లోనూ సాధికారికంగా బ్యాటింగ్ చేసిన గిల్.. 177 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ధ్రువ్ జురెల్ కూడా అతనికి అండగా నిలిచాడు. హాఫ్ సెంచరీ ముంగిట రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో ధ్రువ్ జురెల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 102 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ఇండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్.. భారత పేసర్లను ఆచితూచి ఆడింది. దాంతో జడేజాను బరిలోకి దింపిన గిల్ ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఓపెనర్ కాంప్‌బెల్ కొట్టిన షాట్‌ను షార్ట్ లెగ్ ఫీల్డర్ సాయి సుదర్శన్ అద్భుతంగా అందుకున్నాడు. ఈ క్యాచ్ పట్టే క్రమంలో అతని చేతికి గాయమైంది. క్రీజులోకి వచ్చిన అథనజేతో కలిసి చంద్రపాల్ ఆచితూచి ఆడాడు. దాంతో 26/1 స్కోర్‌తో విండీస్ టీబ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో విండీస్ ద్వయం సాధికారికంగా బ్యాటింగ్ చేసింది. ఓపికగా ఆడిన ఈ జోడీ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన చంద్రపాల్‌ను జడేజా రాహుల్ సాయంతో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. షైహెూప్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించిన అలిక్ అథనజే(41)ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే రోస్టన్ ఛేజ్(0)ను జడేజా డకౌట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన ఇమ్లాచ్‌తో కలిసి షైహెూప్ మరో వికెట్ పడకుండా ఆచితూచి ఆడి రెండో రోజు ఆటను ముగించాడు.

# శుభమన్ గిల్ 10 టెస్ట్ సెంచరీలు పూర్తి

- వెస్టిండీస్ పై 129 పరుగులుతో కెప్టెన్ ఇన్నింగ్స్
- 5 రికార్డులు బద్దలు కొట్టిన శుభ్‌మన్ గిల్



ఒక బ్యాటర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పుడు, అతనికి పెద్ద రికార్డులు కూడా చిన్నవిగా కనిపిస్తాయి. టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ విషయంలోనూ ఇదే జరుగుతోంది. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనతో టెస్ట్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టిన గిల్ రికార్డుల జోరు కొనసాగిస్తున్నాడు. అలవోకగా సెంచరీలు చేస్తూ పాత రికార్డులను బద్దలుకొడుతూ, సరికొత్త చరిత్ర తన పేరిట లిఖించుకుంటున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 129 పరుగులు చేసి గిల్ పలు రికార్డులను బద్దలు కొట్టాడు. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ చివరి 12 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో ఇది ఐదవ సెంచరీ. గిల్ తాజా సెంచరీతో టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 518 పరుగులకు ఇన్నింగ్స్ ముగించింది. ఒక ఏడాదిలో భారత టెస్ట్ కెప్టెన్ అత్యధిక సెంచరీలు- శుభ్‌మన్ గిల్ ఈ సంవత్సరం కెప్టెన్ అయిన తర్వాత 5 సెంచరీలు చేశాడు. ఒక భారత టెస్ట్ కెప్టెన్ ఒక సంవత్సరంలో అత్యధిక సెంచరీలు సాధించిన విషయంలో విరాట్ కోహ్లీ రికార్డును గిల్ సమం చేశాడు. విరాట్ కోహ్లీ 2017, 2018లో కెప్టెన్‌గా ఆ సంవత్సరాల్లో ఐదు సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ కెప్టెన్‌గా 4 సెంచరీలు సాధించాడు.ఇది స్వదేశంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లలో శుభ్‌మన్ గిల్ టెస్ట్ కెరీర్‌లో అత్యధిక స్కోరు. ఇంతకుముందు, అతని అత్యధిక వ్యక్తిగత స్కోరు 128 పరుగులు, ఇది 2023లో ఆస్ట్రేలియాపై చేశాడు. తాజా భారత్2లో తన వ్యక్తిగత స్కోరును మెరుగుపరుస్తూ 129 పరుగులు చేశాడు.ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్ అయ్యాడు శుభ్‌మన్ గిల్. అతని పేరు మీద ఇప్పుడు 2826 పరుగులు ఉన్నాయి. రిషబ్ పంత్‌ను గిల్ అధిగమించాడు. పంత్ ఇప్పటివరకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 2731 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ 2716 పరుగులు, విరాట్ కోహ్లీ 2617 పరుగులతో ఈ జాబితాలో ఆ తరువాత స్థానాల్లో ఉన్నారు. రోహిత్, కోహ్లీలు రిటైర్ కావడంతో ఇక రేసు గిల్, పంత్ మధ్య కొనసాగనుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో కెప్టెన్‌గా అత్యధిక సెంచరీలు సాధించడంలో శుభ్‌మన్ గిల్ పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్, భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మలను కూడా అధిగమించాడు. ఇప్పుడు గిల్ 5 సెంచరీలు సాధించాడు, అయితే రోహిత్ శర్మ, బాబర్ ఆజమ్ కెప్టెన్‌గా నాలుగు సెంచరీలు సాధించారు. అత్యధిక సెంచరీల రికార్డు ఇంగ్లాండ్ కెప్టెన్ జో రూట్ పేరిట ఉంది, అతను కెప్టెన్‌గా 8 శతకాలు చేశాడు. ఒక సంవత్సరంలో అత్యధిక టెస్ట్ సెంచరీలు సాధించిన విషయంలో సునీల్ గవాస్కర్, విరాట్ కోహ్లీతో శుభ్‌మన్ గిల్ సమానమయ్యాడు. గిల్ ఒక సంవత్సరంలో 5 టెస్ట్ సెంచరీలు సాధించాడు. అయితే, ఒక ఏడాదిలో అత్యధిక టెస్ట్ సెంచరీలు సాధించిన భారత రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. సచిన్ 2010లో 7 సెంచరీలు సాధించాడు.

# కొత్త ఆటగాళ్లపై ఆర్సీబీ దృష్టి

- విఫలమైన ఆటగాళ్లను తప్పించే యోచన



17 ఏళ్ల పోరాటం తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ ఏడాది విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. మూడుసార్లు ఫైనల్స్ కు వెళ్లి రన్నరప్ తోనే సరిపెట్టుకున్న ఆర్సీబీ.. నాలుగోసారి మాత్రం ఫైనల్ హార్డిల్స్ ను దాటింది. కొత్త కెప్టెన్ రజత్ పతిదార్ తొలిసారి జట్టుకు టైటిల్ రుచి చూపించి, ఎన్నో ఏళ్ల కరువును తీర్చాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ ఏడాది డిసెంబర్ లో జరిగే వేలానికి ముందు జట్టులోని ముగ్గురు ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశముంది. ఈసారి జట్టు అనుభవజ్ఞులు, యువకులతో కూడి ఉండి సూపర్బ్ గా కనిపిస్తోంది. అయినా కూడా కొంతమంది ఆటగాళ్లను నిరూపించుకోలేక పోయారు. వాళ్లకు జట్టు నుంచి ఉద్వాసన కలగడం ఖాయమని తెలుస్తోంది. రాబోయే వేలానికి పర్స్ అమౌంట్ ను సమకూర్చుకోవడం కోసం ఆర్సీబీ ఈ చర్యలు చేపట్టవచ్చని తెలుస్తోంది.2011 నుంచి ఐపీఎల్లో ఆడుతున్న మయాంక్.. ఇప్పటివరకు రెండు సీజన్లలో ఆడాడు. 2700లకు పైగా పరుగులను సాధించాడు. అయితే గతేడాది నాలుగు మ్యాచ్ ల్లో అవకాశం లభించినప్పటికీ కేవలం 96 పరుగులను మాత్రమే చేశాడు. వెటరన్ ఆటగాడు కావడం, యువకులతో పోటీ తీవ్రంగా ఉండటంతో మయాంక్ ఐపీఎల్ కు దూరమయ్యే అవకాశముంది. అంతకుముందు ఏడాది తను సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడినా విఫలమయ్యాడు. దీంతో ఈసారి అతనికి జట్టు నుంచి ఉద్వాసన తప్పక పోవచ్చని తెలుస్తోంది. 2024 సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆల్ రౌండ్ ప్రదర్శన చేసిన రసిఖ్.. ఈసారి మాత్రం పూర్తిగా తేలిపోయాడు. ఈ సీజన్లో కేవలం 6 ఓవర్లు వేసినప్పటికీ ఒక్క వికెట్ కూడా తీయలేక పోయాడు. బ్యాటింగ్ లోనూ అతని ప్రదర్శన అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో ఈ అన్ క్యాప్డ్ ప్లేయర్ ను వేలానికి ముందుగా రిలీజ్ చేయవచ్చు. అయితే ఆల్ రౌండ్ నైపుణ్యాలు ఉండటం, యువకుడు అవడంతోట తనను వేరే ఫ్రాంచైజీ తీసుకునే అవకాశాలు ఉన్నాయి. స్పిన్ బౌలింగ్, విధ్వంసక బ్యాటింగ్ తో అలరించే లియామ్.. తమ జట్టులో ఉండాలని అన్ని జట్లు కోరుకుంటాయి. అయితే ఈ సీజన్ లో తన ప్రదర్శన పేలవంగా ఉంది. అంచనాలకు తగినట్లుగా రాణించడంలో ఘోరంగా విఫలమయ్యాడు. పది మ్యాచ్ లు ఆడిన తను కేవలం 112 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 133 ఉంది. ఈ క్రమంలో తనకు కూడా ఎగ్జిట్ డోర్ ను ఫ్రాంచైజీ చూపించే అవకాశముంది. అయితే ఎప్పుడు ఎలా ఆడతాడో తెలియని లివింగ్ స్టన్.. వేలానికి ముందు మిగతా టోర్నీల్లో సత్తా చాటి, ఫామ్ లోకి వస్తే తనను రిటైన్ చేసే అవకాశాలను కూడా తోసిపుచ్చలేం. ఏదేమైనా వేలానికి దాదాపు రెండు నెలలు గడువు ఉండటంతో ఈ లోపు ఫ్రాంచైజీ ఏదైనా నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# కోచ్‌గా న్యూజిలాండ్ చేతిలో పరాజయాన్ని మరిచిపోలేను

**- టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్**



టీమిండియా హెడ్ కోచ్‌గా సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఎదురైన సిరీస్ పరాజయాన్ని తాను మరిచిపోలేనని గౌతమ్ గంభీర్ తెలిపాడు. జీవితాంతం ఈ ఓటమి తనను వెంటాడుతుందని చెప్పాడు. ఈ పరాజయాన్ని మరిచిపోయే ప్రయత్నం కూడా చేయనని, తమ ఆటగాళ్లకు పదే పదే గుర్తు చేస్తానని కూడా చెప్పాడు. రాహుల్ ద్రవిడ్ అనంతరం టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఆసియా కప్ 2025 టోర్నీల్లో టీమిండియాను విజేతగా నిలిపాడు. కానీ సుదీర్ఘ ఫార్మాట్‌లో మాత్రం గంభీర్ హెడ్ కోచ్‌గా ఘోర పరాజయాలను చవిచూసాడు.అతని పర్యవేక్షణలో టీమిండియా సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై క్లీన్ స్వీప్ కావడం ఇదే తొలిసారి. ఈ పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. తాజాగా ఈ పరాజయంపై స్పందించిన గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ సందర్భంగా రెండో రోజు ఆట లంచ్ బ్రేక్‌లో అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గంభీర్.. డబ్ల్యూటీసీ ఛాంపియన్‌గా నిలవాలంటే విదేశాల్లో కూడా రాణించాలని చెప్పాడు.

# రవీంద్ర జడేజా తీన్మార్..

రవీంద్ర జడేజా(3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది.ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్(67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్(25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా.. అలిక్ అథనాజే(84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహెూప్(46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్(0) డకౌటవ్వగా.. టెవిన్ ఇమ్లాచ్(14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు.అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), ధ్రువ్ జురెల్(79 బంతుల్లో 5 ఫోర్లతో 44), కేఎల్ రాహుల్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్(3/98) మూడు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. మూడో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. వెస్టిండీస్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకొని బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ రసవత్తరంగా మారుతుంది. అలా కాకుండా పెవిలియన్ క్యూ కడితే భారత్ ఏకపక్ష విజయాన్నందుకోనుంది. రెండో రోజు ఆటలోనూ మూడు సెషన్లలో టీమిండియా ఆధిపత్యం చెలాయించింది.318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లోనే అనవసర పరుగుకు ప్రయత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా అతను డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డితో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా.. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా



ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్‌లోనూ సాధికారికంగా బ్యాటింగ్ చేసిన గిల్.. 177 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ధ్రువ్ జురెల్ కూడా అతనికి అండగా నిలిచాడు. హాఫ్ సెంచరీ ముంగిట రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో ధ్రువ్ జురెల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 102 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ఇండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్.. భారత పేసర్లను ఆచితూచి ఆడింది. దాంతో జడేజాను బరిలోకి దింపిన గిల్ ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఓపెనర్ కాంప్‌బెల్ కొట్టిన షాట్‌ను షార్ట్ లెగ్ ఫీల్డర్ సాయి సుదర్శన్ అద్భుతంగా అందుకున్నాడు. ఈ క్యాచ్ పట్టే క్రమంలో అతని చేతికి గాయమైంది. క్రీజులోకి వచ్చిన అథనజేతో కలిసి చంద్రపాల్ ఆచితూచి ఆడాడు. దాంతో 26/1 స్కోర్‌తో విండీస్ టీబ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో విండీస్ ద్వయం సాధికారికంగా బ్యాటింగ్ చేసింది. ఓపికగా ఆడిన ఈ జోడీ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన చంద్రపాల్‌ను జడేజా రాహుల్ సాయంతో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. షైహెూప్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించిన అలిక్ అథనజే(41)ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే రోస్టన్ ఛేజ్(0)ను జడేజా డకౌట్ చేశాడు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# రౌడీ జనార్ధన్‌గా వస్తున్న విజయ్ దేవరకొండ

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు విజయ్ దేవరకొండ.. ఈ హీరో మరో చిత్రం 'రౌడీ జనార్దన్' ప్రారంభమైంది. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో విజయ్ సరసన కీర్తి సురేశ్ నటిస్తున్నారు. శనివారం పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభమైంది. నిర్మాత అల్లు అరవింద్ కల్‌ఆప్ కొట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట షేర్ అవుతున్నాయి. ఈ కార్యక్రమానికి నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ హాజరయ్యారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడే రవికిరణ్ కోలా. తొలి మూవీకి భిన్నంగా ఈసారి విజయ్‌తో యాక్షన్‌కు ప్రాధాన్యం ఉన్న కథను తెరకెక్కించనున్నారు. ఈనెల 16 నుంచి ముంబయిలో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మొదటిసారి విజయ్ సరసన కీర్తి సురేశ్ కనిపించనుండడంతో దీనిపై ఆసక్తి ఏర్పడింది.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## బిగ్‌బి అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రభాస్



బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ అక్టోబర్ 11న అంటే..శనివారం 83వ ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అతడికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుఉన్నాయి. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బిగ్ బీకి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్టులో 'మీకు దగ్గర ఉండి మీ వర్క్‌ను చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ విషెస్ చేశారు. ఇక, వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ రూ.1000 కోట్లకు పైగా వసూళు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా నటించారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే దీపిక పదుకొణెను వైజంతి మూవీస్ తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ పాత్రలో బాలీవుడ్ క్వీన్ అలియా భట్ నటించనున్నట్లు న్యూస్ వస్తుంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన కోసం అభిమానులు వేచి చూస్తున్నారు.



# ఓ భారీ సినిమా కోసం కష్టపడుతున్నా

## అల్లుతో సినిమాపై అట్లీ కామెంట్స్



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి అట్లీ ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రేక్షకులు ఆశ్చర్యపోయే ప్రపంచాన్ని సృష్టించనున్నట్లు తెలిపారు. తాజాగా బెంగళూర్‌లో జరిగిన పికిల్‌బాల్ టోర్నమెంట్‌కు అట్లీ అతిథిగా హాజరయ్యారు. ఇందులో ఈ మూవీ గురించి మాట్లాడారు. 'ఏదైనా ఒక్క ఆలోచనతోనే ప్రారంభమవుతుంది. ఈ సినిమాతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి మేం ప్రయత్నిస్తున్నాం. ఆడియన్స్ ఆశ్చర్యపోయేలా కొత్త ప్రపంచాన్ని సృష్టించనున్నాం. దేవుడు మా ప్రయాణంలో ప్రతి అడుగులోనూ తోడున్నాడు. ఆయన దయ వల్ల అంతా మేం అనుకున్నట్లే జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంత భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించడం రిస్క్‌గా అనుకోవడం లేదు. నేను దీన్ని ఎంజాయ్ చేస్తున్నా మరి కొన్ని నెలల్లో మీరు దీన్ని ఆస్వాదిస్తారని అట్లీ తెలిపారు. ఇక తాజాగా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'పై అట్లీ ప్రశంసలు కురిపించారు. అదో అద్భుతమన్నారు. 'కాంతార 1'ను నేను మొదటి రోజు చూశాను. విదేశాల్లో ఉండడంతో థియేటర్‌కు వెళ్లడం కోసం దాదాపు రెండున్నర గంటలు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లాను. సినిమా చూడగానే రిషబ్‌కు ఫోన్ చేసి అభినందించా. నేను చాలా గౌరవించే వ్యక్తుల్లో రిషబ్ ఒకరు. నాకు మంచి స్నేహితుడు. ఇలాంటి సినిమాను రూపొందించడం ఎంత కష్టమో ఒక దర్శకుడిగా నాకు తెలుసు. రిషబ్ ఎంతోమందికి స్ఫూర్తి. ఆయన ఈ సినిమాతో మరో జాతీయ అవార్డు గెలుచుకోవాలని ఆశిస్తున్నానని అట్లీ తెలిపారు.

# ఘనంగా నార్నే నితిన్ వివాహం..

## బావమరిది పెళ్లిలో తారక్ ఫ్యామిలీ సందడి



యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది, టాలీవుడ్ యువ నటుడు నార్నే నితిన్ ఒక ఇంటివాడయ్యారు. శివానీ అనే యువతితో ఆయన వివాహం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్ శివారులోని శంకర్‌పల్లిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పెళ్లిలో జూనియర్ ఎన్టీఆర్ తన సతీమణి లక్ష్మీ ప్రణతి, కుమారులు అభయ్ రామ్, భార్గవ్ రామ్‌లతో కలిసి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వధువు శివానీ నెల్లూరు జిల్లాకు చెందిన వెంకట కృష్ణ ప్రసాద్, స్వరూప దంపతుల కుమార్తె. ఆమె కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. అంతేకాకుండా ఆమె టాలీవుడ్ సీనియర్ హీరో దగ్గుబాటి వెంకటేశ్‌కు బంధువుల అమ్మాయి కావడం విశేషం. దీంతో ఈ వివాహం సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. గతేడాది నవంబర్ 3న నితిన్, శివానీల నిశ్చితార్థం హైదరాబాద్‌లో జరగ్గా, ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు."మ్యాడ్" సినిమాతో 2023లో హీరోగా పరిచయమైన నార్నే నితిన్, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత "ఆయ్", "మ్యాడ్ స్క్వేర్" వంటి చిత్రాలతో వరుస విజయాలు అందుకుని ఇండస్ట్రీలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇటీవలే "శ్రీశ్రీశ్రీ రాజావారు" సినిమాతో ప్రేక్షకులను పలకరించారు.



# లక్‌కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం.కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.

# సిద్దూ సినిమా.. ఓ రొమాంటిక్ డ్రామా హీరోయిన్ శ్రీనిధిశెట్టి

కేజీఎఫ్ సినిమాతో హీరోయిన్‌గా బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది శ్రీనిధి శెట్టి. తెలుగులో నానితో హిట్ 3లో కలిసి నటించింది. ఈ భామ ప్రస్తుతం సిద్దుజొన్నలగడ్డతో రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది శ్రీనిధిశెట్టి. చిట్ చాట్ సెషన్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. కేజీఎఫ్, హిట్ 3 లాంటి వయొలెన్స్, రక్తపాతం చుట్టూ తిరిగే సినిమాల తర్వాత సున్నిత భావోద్వేగాలతో సాగే సినిమా ఇది. ఈ మూవీ నాకు ఉత్తేజాన్ని కలిగించే మార్పులాంటిది. ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానంది. తెలుసు కదా ప్రేమ, ఎమోషన్, నవ్వులు, అందమైన పాటలతో సాగే కమర్షియల్ సినిమా. ఈ సినిమా చూసిన తర్వాత మూవీ లవర్స్ ఒక అందమైన రొమాంటిక్ డ్రామాను చూసినట్టు ఫీల్ అవుతారంది శ్రీనిధి శెట్టి . సినిమాకు పనిచేయడం గురించి మాట్లాడుతూ.. నాకు డైరెక్టర్ నీరజ కోన, సిద్దు, రాశీ ఖన్నాతో కలిసి నటించే అద్భుతమైన సమయం దొరికింది. నీరజ కోన చాలా సపోర్ట్‌గా నిలిచే వ్యక్తి. ప్రేక్షకులు ఖచ్చితంగా సిద్దు పాత్రతో ప్రేమలో పడిపోతారు. అతడికి ప్రతీ విభాగంలో అద్భుతమైన ప్రావీణ్యం ఉంది. రాశీఖన్నా చాలా క్రమశిక్షణతో ఉండే వ్యక్తి అని చెప్పుకొచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి పనిచేయడం గొప్పగా భావిస్తున్నానంది. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న నిర్మాతలతో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానంది శ్రీనిధిశెట్టి.

